# ఉషోదయం

## మాడభూషి రామగోపాల్

అప్పాజోస్యుల-విష్ణుభొట్ల ఫౌండేషన్ (యు.ఎస్.ఎ.), ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నిర్వహించిన దీపావళి కథల పోటీలో రు. 10,000/- గెలుచుకున్న కథ

నేను ఎత్తైన పర్వత శిఖరాగ్రం మీద నిల్చుని ఉన్నాను. ఎదురుగా కనుచూపు విస్తరించినంత మేర పరుచుకుని ఉన్న రమణీయమైన ప్రకృతి దృశ్యాలను కానీ, నా దేహాన్ని స్పృశిస్తూ పరిగెడుతున్న మేఘాల విలాస విన్యాసాలను కానీ నేను ఆస్వాదించే స్థితిలో లేను. గత కొన్ని నెలలుగా నిరంతర అంతర్మథనం తాకిడికి తట్టుకోలేక అలసిపోయిన నా దేహానికి, మస్తిష్కానికి శాశ్వతమైన విశ్రాంతి మరికొన్ని క్షణాలలోనే లభించబోతోంది.

నా డైరీలో నేను ఆఖరిసారిగా రాసిన కొన్ని వాక్యాలను మళ్లీ చదువుకున్నాను - ఢిల్లీలో ఫంక్షన్ బాగా జరిగింది. హైదరాబాద్ తిరిగి వెళ్లాక క్షణం తీరిక దొరకదు. వీసా కోసం వెంటనే మద్రాస్ వెళ్లాల్సి రావచ్చు. ఇంటికి తిరిగి వెళ్లే ముందు ఒకసారి ముస్సోరి వెళ్లాలన్న కోరిక కలిగి ఇక్కడికి రావడం మంచిదయింది. ఈ ధనేల్టి కొండల సౌందర్యం, ఈ ప్రశాంత వాతావరణం నా మనసుని పరవశింప చేస్తున్నాయి. ఇలాగే కలకాలం ప్రకృతిలో తాదాత్మ్యం చెందుతూ ఇక్కడే




ఉండిపోవాలని అనిపిస్తోంది.

నేను మరణించాక నా చేతుల్లో ఉన్న ఈ డైరీ చాలా ప్రముఖ పాత్ర వహించబోతోంది. నా మరణానికి కారణం ఆత్మహత్య కాదని కాలుజారి పడిపోవడమేనని నలుగురు అనుకోవడానికి దోహద పడబోతోంది. నేను డైరీ రాసి దాన్ని జాగ్రత్తగా నా ట్రావెలింగ్ బాగ్, వాటర్ బాటిల్స్ మధ్య పెట్టి శిఖరాగ్రం అంచువైపు నడిచాను.

నా హృదయం ఎందుకో ఊగిసలాడింది. అప్యాయంగా పెంచి పెద్ద చేసిన అమ్మానాన్నా, ప్రేమానుభూతి అవధులు దాటినప్పుడు దాన్ని తన చిన్ని గుండెలో ఇముడ్చుకోలేక నా జుత్తులో వేళ్లు జొనిపి నా తలని తన హృదయానికి హత్తుకునే నా భార్య, అనాచ్ఛాదితమైన నా గుండెల మీద కేరింతలు కొడుతూ కూర్చుని తన చిట్టి చిట్టి చేతులతో నన్ను పలకరించే బాబు... అందరూ గుర్తొచ్చి నా శరీరం సన్నగా కంపించింది. చెమ్మ గిల్లిన నా కళ్లని తుడుచుకుని గుండెలని దిటవు పరుచుకోవడానికి నాలుగైదు బలమైన శ్వాసలు తీసుకుని నేను శిఖరాగ్రం అంచునుంచి కిందకి దూకపోతుండగా ఒక అనూహ్యమైన సంఘటన జరిగింది. రెండు బలిష్ఠమైన చేతులు నా వెనుక నుంచి నన్ను చుట్టివేసి మృత్యువు ముఖద్వారం నుంచి వెనక్కి లాగేశాయి.

ఈ హఠాత్పరిణామానికి నిశ్చేష్టుడనైన నేను కొంత సేపటికి తేరుకుని శతవిధాల పెనుగులాడినా లాభం లేకపోయింది. నేను ప్రయత్నిస్తున్న కొద్దీ ఆ హస్తాలు కబంధ హస్తాలలా మరింత బిగుసుకుపోయి నన్ను పూర్తిగా అశక్తుణ్ణి చేశాయి. నేను వెంటనే 'టేక్ మై వర్డ్ సన్- నువ్వు చేయబోతున్న





## మాడభూషి రామగోపాల్

'ఉషోదయం' నా మొదట కథ - ప్రచురణకు నోచుకోవడమే కాక, బహుమతి రావడం సంతోషదాయకంగా ఉంది. సెప్టెంబర్‌లో పుత్రోదయం ఆనందం కలిగిస్తే, అక్టోబర్‌లో అవార్డు రావడం మరింత ఆనందం కలిగించింది. మంచి రచనలు చేయాలన్న నా సంకల్పానికి ఈ అవార్డు ప్రోత్సాహం కలిగించింది. ఈ కథ మా తల్లిదండ్రులకు అంకితం.

తల్లిదండ్రులు : మా. చిల్లయాచారి, రాజ్యలక్ష్మిగార్లు, భార్య : వైష్ణవి

ఉద్యోగం : ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఓఎన్‌జీసి-కావేరి బేసిన్)

పని నీ సమస్యలకి పరిష్కారం కాజాలదు" అన్న మాటలు వినపడ్డాయి.

నేను తల వెనక్కి తిప్పి ఆఖరి నిముషంలో నా ప్రయత్నాన్ని వమ్ము చేసిన ఆ అపరచిత వ్యక్తి వంక చూశాను. తెలుపు - ఎరుపుల సంగమంలా ఉన్న అతని శరీర వర్ణం నన్ను ఆశ్చర్య పరిచింది. అతను ఏ దేశానికి చెందినవాడో కానీ భూగోళానికి అవతలి పక్కనున్న దేశాలకి చెందిన శ్వేత జాతీయుడు. "ను వ్వెవరివో నాకు తెలియదు. మర్యాదగా నన్ను వదలి నీ దారిన నువ్వు పో" అంటూ బిగ్గరగా అరిచాను.

'నువ్వు నాతో కొండ దిగి కిందకి వస్తున్నావు' అన్నా డతను అధికార పూరితంగా. నాలో ఆగ్రహం బుసలు కొట్టింది. "యూ ఫూల్... ఈ రోజు నన్ను ఆపగలిగావు. మరి రేపటి మాటేమిటి? జీవితాంతం నువ్వు నన్ను వెన్నంటి ఉండగలవా? నీ చర్య ఎంత అప్రయోజనకరమైనదో నీకు అవగతం అవుతున్నట్టుగా లేదు" అంటూ బిగ్గరగా అరిచాను. నేను దూషించినందుకు అతను కోపం తెచ్చుకుంటాడేమో అనుకున్నాను. కానీ అతను శాంతంగా నవ్వుతూ- "ని న్నీ చర్యకి ప్రేరేపించిన పరిస్థితులను గురించి నాకు తెలియదు. ను వ్వన్నది - నిజమే. జీవితాంతం నేను నీ వెన్నంటి ఉండలేను. బహుశా నీ సమస్యకి కూడా నే'నేమి పరిష్కారం చూపించలేకపోవచ్చు. అంతమాత్రాన నా కళ్లెదురుగా నువ్వు ఆత్మహత్యకి తలపడితే నేను చూస్తూ ఊరుకోలేను. నీ ప్రస్తుత ఆలోచనల సాంద్రత తగ్గితే నువ్వు చేయబోయిన ప్రయత్నం ఎంత అవివేకవంతమైనదో నువ్వే గుర్తించ కలుగుతావన్న నమ్మకం నాకుంది. అందుకే ఏది ఏమైనా ఈ రోజు నువ్వు నాతో కొండ దిగి కిందకి రావాలి. నువ్వు రేపు ఎక్కడికి వెళ్లినా అడ్డుకునే ప్రయత్నమేది చెయ్యను" అన్నాడు.

అతను శాంతంగానే సమాధానమిచ్చినా అతని కంఠంలో ధ్వనిస్తున్న స్థిరత్వం నన్ను ఆలోచనలో పడేసింది. ఎలాగో అలా అతని నుంచి తప్పించుకుని నేను కిందకి దూకేసినా నా చావుకి కారణం ఆత్మహత్య కాదని ఎవరికీ తెలియకూడదన్న నా కోరిక కోరికగానే మిగిలిపోతుంది. ప్రస్తుత పరిస్థితులలో అతనితో పాటు కిందకి వెళ్లి నా మనసు మార్చు కున్నానని అతనిని నమ్మించి సమీప భవిష్యత్తులో ఇక్కడికి రావడం ఉత్తమమైన మార్గంగా నాకు అనిపించింది. "సరే నేను నీతో కిందకి దిగి వస్తాను. కానీ ఇక్కడ జరిగిన విషయాల గురించి చెప్పనని నువ్వు నాకు మాటివ్వాలి" అన్నాను అతనితో.

"ఎస్ ... దట్ ఐ ప్రామిస్. ఇంక మనం ఆలస్యం చెయ్యకుండా కొండ దిగడం మంచిది. చీకటి పడడానికి ఎక్కువ సమయం లేదు" అన్నా డతను క్లుప్తంగా తన వివరాలు చెప్పి.

అతని పేరు హెన్రీ. అతను, అతని భార్య అమెరికాలో ఏదో యూనివర్శిటీలో ప్రొఫెసర్లుట. ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ సెమినార్‌కి వచ్చి, ఒక వారం ముస్సోరిలో గడపటానికి వచ్చారుట. మేమిద్దరం కొండ దిగడం ప్రారంభించాము.

సూర్యాస్తమయం కావడంతో లోయల్లో పడుతున్న చీకటి చిక్కపడుతూ క్షణక్షణానికి పైపైకి విస్తరిస్తోంది. అప్పుడప్పుడూ పక్షుల కిలకిలారావాలు తప్ప చుట్టూ నిశబ్దం. ప్రశాంతమైన ఈ వాతావరణానికి విరుద్ధంగా నా మనసులో తుఫానులా ఆలోచనల హోరు! నే నీ వ్యక్తిని ఎంత వరకు నమ్మచ్చు? లేదా కిందకి వెళ్లాక అతను నన్ను పోలీసులకి స్వాధీనపరిస్తే? ఆ ఊహే భరించ లేనట్టుగా తల విదిలించుకుని అతని వంక కళ్లు చిట్లించి పరీక్షగా చూశాను. అతని వయసు యాభై పైనే ఉంటుంది. జీన్స్ పాంట్ మీద బుష్ కోట్ వేసుకున్నాడు. ఆజాను బాహువైన రూపం. విశాలమైన నుదురు, తెల్లటి ఫ్రెంచ్ బియర్డ్.... చాలా హుందాగా కనిపిస్తున్నాడు. అన్నిటికన్నా నన్ను ఎక్కువ ఆకర్షించింది అతని కళ్లు. అంత మసక వెలుతరులోనూ నిర్మలమైన ఆకాశంలా, ప్రశాంతమైన సాగర గర్భంలా అతని కళ్లు నీలి రంగులో మిలమిలా మెరుస్తున్నాయి. అతన్ని చూస్తే మాట తప్పే వాడిలా కనిపించలేదు. కానీ రూపు రేఖలని బట్టి స్వభావ స్వరూపాలని కచ్చితంగా అంచనా వెయ్యలేం కదా! నా ఆలోచనలకి భంగ పరచడం ఇష్టం లేని వాడిలా హెన్రీ మౌనంగా కిందకి దిగుతున్నాడు. కానీ నా చేతిమీద అతని పట్టు మాత్రం గట్టిగానే ఉంది. అంతలో ఒక చిన్న తీగ కాలికి చుట్టుకుపోవడంతో నేను తూలి ముందుకు పడ్డాను. నా తల వేగంగా ఒక బండరాయిని తాకింది. చుట్టూ కొండలు, పైన ఆకాశం గిరికీలు కొడుతున్న భావన! హెన్రీ ముందుకి వంగి ఆదుర్దాగా నా కళ్లలోకి చూస్తున్నాడు. "నాకు ఇచ్చిన మాట మరచి పోవద్దు' ' అన్నాను పళ్ల బిగువున. "డోంట్ వర్రీ మై సన్. ఐ విల్ నాట్ లెట్ యు డౌన్" అంటూ అతను సమాధాన మిస్తుండగా నాకు స్పృహ తప్పింది.

మెల్లగా కళ్లు తెరిచిన నేను పరిసరాలను బట్టి అదొక ఖరీదైన హోటల్ రూమ్ అని గ్రహించాను. నా తలకి తగిలిన గాయం మీద కట్టు కట్టి ఉంది. నేను లేచి నిలబడి ఎదురుగా కనిపిస్తున్న డ్రెస్సింగ్ టేబుల్ వైపు అడుగుల వేశాను. చెదిరిన తల. నలిగిన బట్టలు. ఎర్రటి జీరలతో రక్త వర్ణంలో ఉన్న నా కళ్లు, నా రూపం నాకే భయంకరంగా అనిపించింది. అంతవరకు బాల్కనీలో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్న హెన్రీ లోపలకి వచ్చి, "గుడ్ మార్నింగ్! హౌ ఆర్ యు ఫీలింగ్ నౌ?" అంటూ విష్ చేశాడు.

"మార్నింగ్!" వినీ వినబడనట్టుగా జవాబిచ్చాను.

హెన్రీ కప్ బోర్డ్ తెరిచి నా ట్రావెలింగ్ బాగ్ బయటికి తీసి టేబుల్ మీద పెట్టి "మనం చాలా మాట్లాడుకోవాలి. కానీ ప్రస్తుతానికి నీ పేరు మాత్రం అడుగుతున్నాను" అన్నాడు.

"ఐ యామ్ సిద్దార్థ" అని జవాబిచ్చాను.

"ఓహ్... నేమ్‌డ్ ఆఫ్టర్ ద గ్రేట్ బుద్ధా! ఓకే సిద్దార్థా! నేను, సోఫియా నీ కోసం కింద ఉన్న రెస్టారెంట్‌లో ఎదురు చూస్తుంటాము. ప్లీజ్ గెట్ రెడీ అండ్ జాయిన్ అజ్ ఫర్ ద బ్రేక్‌ఫాస్ట్' అంటూ బయటికి నడిచాడు హెన్రీ.

మరో అరగంట తరువాత నేను హోటల్ రూమ్ బయటకి వచ్చి ఆలోచనలో పడ్డాను. ఇక్కడి నుంచి నా దోవన నేను వెళ్లిపోవడం శ్రేయస్కరం అని నాకు తెలుసు. కానీ నా మనస్సాక్షి అందుకు

## విన్నపాలు వినవలె ....

మంచి కథ లనగా కథాప్రియు లైనవారు ఒక్కసారి చదివిన తర్వాత మళ్ళీ ఎప్పటికీ మరవురానిదని స్థూలంగా ఒక కొండ గుర్తు పెట్టుకోవచ్చు. ఏది రాయాలి, ఎందుకు రాయాలి. అనేవి వరుసగా వస్తువుకు, శిల్పానికీ, సందేశానికీ సంబంధించిన విషయాలని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదుకదా! శరీరం ముఖ్యమే కానీ, వేషాలంకరణ లేకుంటే ఎలా? ఆహార్యకం కుదిరితే సరిపో యిందా.... ప్రాణం ఉండదూ?



అనేక విధాలుగా వికృత తాండవం చేస్తున్న పురుషాహంకారం, కులబలంతో గాని, రాజకీయ బలంతో గానీ ఆధిపత్యం సంపాదించడం కోసం జరిగే వెంపర్లాట, వృద్ధాప్యంలో తల్లిదండ్రుల కెదురయ్యే ఇబ్బందులు శుష్కించిపోతున్న మానవతా సంబంధాలు, పెరిగి పోతున్న వ్యాపార ధోరణులు, మెరుగుపడని దళితుల జీవనాలు, పర్యావరణ సమస్యలు, ఎంతగా పరుగెత్తినా అందని ఎండమావిలా మనిషికి గగన కుసుమ మై పోతున్న ఆత్మ సంతృప్తి-ఇలా ఈనాటి కథల్లోఎంతో వస్తు వైవిధ్యం కానవస్తున్న మాట నిజమే! ఎటొచ్చీ శిల్పం పట్ల ధ్యాస తగ్గిపోతున్నదేమో నన్నదే అనుమానం. అందువల్ల కథానికలు పెక్కు సందర్భాల్లో సినిమా కోసం రాసిన సినాప్సిస్‌లా, డాక్యుమెంటరీ పద చిత్రాలుగా, నివేదికలుగా, ఉపన్యాసాలుగా రూపొందే అవకాశం ఉంది. పోతే ప్రతి కథలోనూ వాచ్యంగానో, వ్యంగ్యంగానో సందేశమంటూ ఒకటి ఉండక తప్పదు. అది రచయితకు జీవితం పట్ల దృక్పథం,ఆలోచన, వివేకం,విశ్లేషణ,వివేచన మొదలైన వాటిపైన ఆధారపడి ఉంటుంది.

అప్పాజ్యోస్యుల-విష్ణుభొట్ల ఫౌండేషన్‌వారు 1996ను తెలుగు కథా సంవత్సరంగా పరిగణించి, మంచి కథలు ప్రభవించడానికి ఇలా ఒక దోహద చర్యను చేబట్టడం, అది ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక ద్వారా నెరవేరడం - ఇది కథాభిమాను లందరికీ ఆనందప్రదమైన విషయాలు.

బహుమతి పొందిన కథల్లో మనస్తత్వంలోని క్లిష్టత, వైచిత్రి,ఎప్పుడు లేచినా రాళ్ళవంక దగ్గరే తెల్లవారే దళితుల యాతనా జీవితం, రాజకీయ ప్రాబల్యం కోసం మానవతా విలువల నన్నింటిని బలిపెట్టే నైచ్యం, ఇచ్చవచ్చిన పోకిళ్ళన్నీ 'ఇంకానా. ఇకపై చెల్లవు' అంటూ హెచ్చరించే స్త్రీవాదం మొదలైన విషయాలను హృదయంగమంగా చిత్రించే ప్రయత్నం కానవస్తుంది.

వచ్చినవాటిలో తమ అభిరుచిని బట్టి న్యాయనిర్ణేతలు తమకు ఉత్తమ రచనలుగా తోచిన కథల్ని ఎన్నిక చేయగలరు. కథల స్థాయి పెరగడంలో గానీ, తరగడంలోగానీ వాళ్ల పాత్ర ఏమీ ఉండదు. జీవిత పరిశీలన, సాహిత్యాధ్యయనం, సమాజ శ్రేయోకాంక్ష అనేవి కథా రచనకు ప్రాణాధారాలన్న పెద్దల మాటను మాత్రమే పునశ్చరణ చేయగలం. ప్రతి తరంలోనూ శ్రీపాద, చలం, కుటుంబరావు, గోపీచంద్, పద్మరాజు, బుచ్చిబాబు లాంటి కథకులు పుట్టుక రావాలన్నది మా ఆశ, ఆకాంక్ష!

మధురాంతకం రాజారాం.

---

అంగీకరించలేదు. నా కోసం అంత శ్రద్ధ తీసుక్ను హెన్రీకి కృతజ్ఞత వ్యక్త పరుచుకోవడం నా కనీస ధర్మం అనిపించి నేను కిందకి దిగి రెస్టారెంట్ వైపు నడిచాను.

రెస్టారెంట్‌లో మూలగా ఉన్న టేబుల్ దగ్గర కూర్చున్న హెన్రీ నన్ను చూసి చెయ్యి ఊపాడు. మెల్లగా అటువైపు అడుగులు వేశాను.

"ప్లీజ్ మీట్ మై వైఫ్ సోఫియా. షి ఈజ్ ఎ ప్రొఫెసర్ ఆఫ్ సైకాలజీ" అంటూ హెన్రీ తన పక్కన కూర్చున్న ఉన్న వ్యక్తిని పరిచయం చేశాడు.

"హలో సిద్దార్థ! గ్లాడ్ టు మీట్ యూ" అంది ఆమె చిరునవ్వు నవ్వుతూ.

నేను ఆమెకి మర్యాద పూర్వకంగా విష్ చేసి కూర్చున్నాను. ముగ్గురం మౌనంగా బ్రేక్‌ఫాస్ట్ పూర్తి చేశాం. వేడి వేడి కాఫీ సిప్ చేస్తుంటే - నాకు మా జో గుర్తుకు వచ్చి ఆప్యాయతా భావం కలుగు తోంది" అంది. జో ఎవరని నేను అడగబోయేంతలో హెన్రీ కలిపించుకుని, "ఓ సారీ... జో అంటే ఎవరో నీకు చెప్పలేదు కదూ? జో మా పెద్దబ్బాయి - యు. ఎస్ ఎయిర్ ఫోర్స్‌లో ఫైటర్ పైలెట్‌గా పని చేస్తున్నాడు" అంటూ వివరించాడు. "సిద్ధార్థా మా జోకి నీ అంత వయసే ఉంటుంది. యు టూ ఆర్ లైక్ మై సన్. హృదయంలో ఘనీభవించిన విషాదం ఒక్కోసారి ఆప్తులైన వారితో పంచుకుంటే తగ్గుతుం దంటారు అభ్యంతరం లేకపోతే నీ బాధని మేము పంచుకోవచ్చా?" అంది సోఫియా.

ఆమె కళ్లల్లో కనబడుతున్న కారుణ్యం, మాటల్లో ప్రతిబింబిస్తున్న ఆప్యాయత, ఆమె స్పర్శలోని మాతృత్వం నాకు చిన్నప్పటి అమ్మ వొడిలోని వెచ్చదనాన్ని గుర్తుకు తెచ్చి విచలితుణ్ణి చేశాయి. అసంకల్పితంగా నా కళ్లు అశ్రుపూరితా లయ్యాయి. "తప్పకుండా" అన్నాను నా కన్నీళ్లు తడుచుకుంటూ.

చుట్టు పక్కల టేబుల్స్ దగ్గిర కూర్చున్న వాళ్లు తలలు తిప్పి నా వంక ఆశ్చర్యంగా చూస్తున్నారు. మగవాళ్లు ఇలా బహిరంగంగా కన్నీరు పెట్టడం వింత దృశ్యంలా ఉంటుంది కాబోలు!

"ఆప్యాయతా అనురాగాలే ఆలంబనగా చేసుకున్న మధ్య తరగతి కుటుంబం మాది. మా ఇంట్లో అందరికి విధి పట్ల అచంచలమైన విశ్వాసం ఉండేది. అందువల్ల ఏం జరిగినా మన మంచికే అని సరిపెట్టుకునే నైజం అలవడింది. ఇరవై మూడవ ఏట ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని జీవితపు ప్రాథమిక పాఠశాలలో అడుగు పెట్టిన నాకు జీవితం మీద స్పష్టమైన అవగాహన కానీ, నా భవిష్యత్తు ఎలా ఉండాలన్న విషయం మీద ఒక నిర్దుష్టమైన అభిప్రాయం కానీ ఉండేవి కావు. స్వభావ రీత్యా నేను నలుగురిలో కలుపుగోరుగా ఉండేవాణ్ణి కాదు. అలా అని ఎప్పుడూ ఆత్మ న్యూనతతో బాధ పడలేదు. నా తెలివి తేటలమీద నాకు గట్టి నమ్మకం ఉండేది. ఆ నమ్మకం సహేతుకమైనదేనని రుజువు చేస్తూ నాకు ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఆఫీసర్ ఉద్యోగం వెంటనే దొరికింది. అదృష్టవశాత్తు నన్ను మా ఊళ్లోనే పోస్ట్ చేశారు. చిన్న వయసులో ఉద్యోగం దొరికినందుకు చుట్టుపక్కల వాళ్లు, బంధువులు నన్ను మెచ్చుకో వడం నాకు కొంచెం గర్వంగా అనిపించేది.

నాలుగేళ్లు ఎలా గడిచిపోయాయో నాకే తెలీలేదు. నెల తిరిగే సరికి వచ్చే జీతం. సినిమాలు, ఇంగ్లీషు నవలల పిచ్చి, కోలీగ్స్‌తో కాలక్షేపం, నా మనసుకు నచ్చిన అమ్మాయితో వివాహం. ఏడాది తిరిగేసరికి పుట్టిన పండంటి బాబు... జీవితం ఒక సుందరమైన స్వప్నంలా గడిచిపోయింది. ఐదో ఏడు నాకు హైదరాబాద్‌కి ట్రాన్స్‌ఫర్ అయింది. సొంత ఇంటి మీది మమకారంతో నాన్నగారు అక్కడినుంచి వెళ్లి పోవడానికి ఇష్ట పడలేదు. అతి కష్టం మీద ఆయన్ని ఒప్పించి సొంత ఇల్లు అద్దెకిచ్చి

# దీపావళి కథల పోటీ విశ్లేషణ

తెలుగుభాష సాహిత్యాలు, సంస్కృతి నాగరకతల వల్ల, అభ్యుదయ వికాసాలవల్ల అప్పాజోస్యుల, విష్ణుభొట్ల (అజోవిభొ) ఫౌండేషన్ వారి ప్రేమాభిమానాలు, ఆశా ఆకాంక్షలు, నిబద్ధత, నిమగ్నతలు చాలా అభినందనీయం. తనతనాన్ని, తల్లిభాషను మమత్వంతో సమ్మానిస్తున్నారు వారు. ఎంతో సంతోషప్రదం!



ఈ పోటీకి వచ్చిన కథలను పరిశీలిస్తే ఆగామి కాలం ఆశావహంగానే కనపడుతోంది. తెలుగు రచయిత ఈతరం సృజనశక్తి పల్లవిస్తోంది, పుష్పిస్తోంది, ఫలిస్తోంది. ముందుగా ప్రస్తావించాల్సిన అంశం ఏమంటే తెలుగు నాటి నాలుగువైపుల నుంచి చాలా కథలు వచ్చాయి. ఇతివృత్తంలో,సామాజిక సమస్యల సమ్యగవగాహనలో, తను చూస్తున్న కాలాన్ని చక్కగా మదింపు వేయడంలో ఈ కథల్లోని వైవిధ్యం. ఎన్నదగింది. అధో జగత్సహోదరుల గాథలు ఆర్ద్రతతో, స్పందన శీలంతో రచయిత(త్రు)లు, చాలా చక్కగా అర్థం చేసుకున్నారు. వందల కథలలో అంతా 'వాసి' మాత్రమే కనపడాలనుకోవడం అత్యాశ. అయితే తన చుట్టూ ఉన్న సమాజాన్ని తిట్టుకుంటూ నిర్వేదంతో ఉండి పోవడం కన్నా ఆవేదనతో 'బ్రతుకు నుకముకు రాజ మార్గం' కనుక్కోవడం మిన్న అని రచయిత(త్రు)లు నిరూపించారు. అట్టడుగు వర్గాల దయనీయ జీవితాన్ని కళ్లకు కట్టినట్లు నిర్వహించిన కథలు వచ్చాయి. విశేషం ఏమంటే నగర జీవిత సమస్యలకన్నా, ఇతి వృత్తాలకన్నా గ్రామీణ జన జీవన చిత్రణమే ఈ కథలలో ఎక్కువ చోటు చేసుకుంది. అవును. ఇవాల్టికీ నూటికి ఎనభైవంతులపైన భారతదేశం పల్లెపట్టులలోనే ఉంది. అక్కడ ఆత్మస్మృతి మొదలైంది. ఈ 'దిక్సూచి'ని రచయితలు అర్థం చేసుకున్నారు.

ప్రముఖంగా ప్రస్తావించాల్సిన ఇంకొక అంశం ఏమంటే నేటి సామాజిక పరిణామదశలో చోటు చేసుకుంటున్న విపరిణామాలు - అంటే విషాద పరిణామాలు. కుటుంబ జీవితానికంతా కుదురైన, వెలుగు నివ్వవలసిన మహిళ ఆర్థిక స్వాతంత్ర్యానికి, వెలి అవుతూనే ఉన్నది. ఎంత చదువుకున్నా, ఎంత ఓర్పు, నేర్పు, సహనం, సంస్కారం చూపుతున్నా ఆర్థిక సంబంధాలలో, ఆజమాయిషీలో ఆమెకు స్వేచ్ఛ లేదు. మగవాడి జులుం తగ్గలేదు అనే కథలు ఎక్కువ సంఖ్యలోనే వచ్చాయి. ఎక్కడో ఏదో లోపముంది. సమాజంలో అత్యాశ, అసంతృప్తి, అశాంతి ఎక్కువైనాయి. సుఖజీవన లాలస పెరిగింది. ఆధునిక సౌకర్యాలను అమర్చుకోవాలన్న ఆబ ఎక్కువైంది. మధ్య తరగతి కుటుంబాలలో, సాముదాయిక వినోద సాధనాలలో, ఉల్లాస ఉపకరణాలలో శుచి, రుచి కనుమరు గవుతున్నాయి సాధారణంగా సమాజంలో పైస్థాయి వారి బాధ్యతా రాహిత్యం బాధాకరంగా పెరిగి పోతున్నది. విద్య వ్యాపార వస్తువైపోయింది. అని ఖేదం ప్రదర్శించే కథలూ వచ్చాయి. పర్యావరణ కాలుష్యాన్ని గూర్చిన స్పృహ రేకెత్తించే కథలు పది కూడా రాకపోవడం ఒకరకంగా ఆశాభంగమే!

రాయాలని ఆసక్తి ఉండటం మంచిదే కాని, అధ్యయనం కూడా కావాలిగా! భాషా, శైలీపట్ల శ్రద్ధ, అభిమానమూ రాసినిమీద చాలా తక్కువగా కనిపించాయి. తమ ముందుతరం గొప్ప రచయిత లను, మంచి రచయితలను చదివితే మెళుకువలు తెలుస్తాయి. చదవకపోతే, శైలి పట్టుపడకపోతే వస్తువు ఎంత ఆకర్షకమైనా చదివించలేదు.

మానవ సంబంధాలు చిత్రించడం బాగానే ఉంది. కళాత్మకంగా ఆకళింపు చేసుకుని సమాజ సభ్యతకు రచనలు దోహదం చేయాలి. ఇలాటి కథలు కొన్ని ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో మీరు చదవబోతున్నారు.

అక్కిరాజు రమాపతిరావు (మంజుశ్రీ)

---

రాష్ట్ర రాజధానికి మకాం మార్చాము. నేను అద్దెకి తీసుకున్న ఇంటికి దగ్గిరలోనే ఉన్న స్కూల్లో చెల్లికి, తమ్ముడికి సీట్లు దొరికాయి. హైదరాబాద్‌లో మా బంధువులు చాలా మంది ఉండడం వల్ల అమ్మా నాన్నగారు అక్కడి వాతావరణానికి త్వరగానే అలవాటు పడ్డారు.

హైదరాబాద్ వచ్చాక నాలో మార్పు రావడం ప్రారంభించింది. అక్కడ ఉన్న మా బంధువులలో చాలా మంది ఉన్నతమైన పదవుల్లో ఉండేవాళ్ళు. వాళ్ళ కొడుకులు కూతుళ్ళూ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో స్థిరపడ్డారు. వాళ్ళల్లో చాలామంది నేను చిన్నతనంలో పెళ్ళిళ్ళలాంటి సందర్భాలలో కలసి మెలసి ఆడుకున్న వాళ్ళే. సిటీలో పుట్టి పెరగడం వల్ల ఏర్పడిన అవగాహన వల్లా తల్లిదండ్రుల ప్రోత్సాహంవల్లా ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి చదువులు చదివి అంతటిలో ఆగక పై చదువుల కోసం, ఉద్యోగాల కోసం విదేశాలు వెళ్ళి అక్కడ స్థిరపడిపోయారు. వాళ్ళ తల్లితండ్రుల మా ఇంటికి వచ్చినప్పుడు వాళ్ళ విశేషాల గురించి చెబుతుంటే నాలో ఎంతో అలజడి చెలరేగేది. చిన్నప్పుడు నాతో కలిసి మెలిసి ఆడుకున్న వాళ్ళు లండన్‌లోనో న్యూయార్క్‌లోనో పెద్దపెద్ద ఉద్యోగాలలో ఉన్నారని తెలిసి నామీద నాకు అకారణంగా కోపం వచ్చేది.

నాలో అంకురించిన ఆత్మన్యూనతా భావం దినదిన ప్రవర్ధమానమై నా తల్లిదండ్రుల్ని నా కళ్ళ ముందు దోషులుగా నిలబెట్టింది. చదువు విషయంలో కానీ ఉద్యోగం విషయంలో కానీ, వాళ్లెప్పుడూ నన్ను మోటివేట్ చెయ్యలేదు. ఏదో ఒక డిగ్రీ సంపాదించు కోవడమే జీవితానికి పరమావధి అన్న భావం నాలో ఏర్పడడానికి వాళ్లే కారణం అని నాకు అనిపించడం మొదలుపెట్టింది.

చాలామంది తల్లితండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం నానా అగచాట్లు పడడం నాకు అనుభవ పూర్వకంగా తెలుసు. తమ పిల్లలు మంచి మంచి చదువులు చదివి, గొప్పగొప్ప ఉద్యోగాలు సంపాదించుకోవడమే తమ జీవితాశయం అన్నట్టు ఉండేది వాళ్ల ప్రవర్తన. ఉన్నతమైన భవిష్యత్తు కోసం తమ పిల్లల్ని తీర్చి దిద్దుకుంటున్న వాళ్లని చూసి నా తల్లితండ్రులు నా కళ్లకి నేరస్థుల్లా కనిపించడం మొదలు పెట్టారు.

నేను ఇంటర్మీడియెట్ పూర్తి చేసి ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ రాసినప్పుడు నాకు ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో సీటు దొరికింది. కానీ ప్రైవేట్ కాలేజీల్లో ఫీజ్ బాగా ఎక్కువగా ఉండేది. "అంతంత భారీ చదువులు మనలాంటి వాళ్లకి అనవసరం. హాయిగా డిగ్రీ పూర్తి చేసుకుని ఏదో ఒక బాంక్ ఉద్యోగం సంపాదించుకోగలిగితే అంతే చాలు" అన్నారు నాన్నగారు కచ్చితంగా. మా నాన్నగారి కొలీగ్స్ కొంత మంది అప్పు చేసి మరీ వాళ్ల కొడుకులని పొరుగు రాష్ట్రాలలో ఉన్న ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీల్లో డొనేషన్ కట్టి చేర్పించడం నాకు తెలుసు. కానీ మా ఇంట్లో ఎవరికీ నాన్నగారికి ఎదురు చెప్పే అలవాటు ఉండేది కాదు. బి.ఎస్సీలో చేరిన నేను మళ్లీ ఎంట్రెన్స్ కోసం ప్రయత్నిద్దా మనుకున్నాను. "ఎందుకురా? మనలాంటి వాళ్లకి అవి ఎలాగూ రావు" అంటూ

ఇంట్లో వాళ్లే నన్ను నిరుత్సాహ పరిచారు. అయినా నా కెవరి మీదా కోపం రాలేదు. బహుశ వాళ్ల మాటలు నిజమేనేమో అనుకునే వాణ్ణి. కానీ అచేతనంగా వాళ్ల చర్య పట్ల నాకు విముఖత ఏర్పడిందేమో నాకు తెలియదు.

దానికి తోడు ఆఫీసు పరిస్థితులు నన్ను ఇబ్బంది పెట్టడం ప్రారంభించాయి. ఆఫీసులో చాలా మంది ఉండటం వల్ల రకరకాల గ్రూపులు ఏర్పడ్డాయి. ఒకళ్ల మీద ఒకళ్లకి అర్థం లేని అనుమానాలు, ఆకారణమైన ద్వేషాలు. చాలా మంది తమ ఉనికి కాపాడుకోవడానికి ఏదో ఒక గ్రూపులో చేరేవాళ్లు. వాటికి తోడు కుల వైషమ్యాలు, రాజకీయాలతో ఆఫీసు వాతావరణం చాలా కలుషితంగా తయారయింది. పై అధికారులు కూడా శక్తి సామర్థ్యాలకి కాక గ్రూపులకి, చెంచాగిరీ చేసేవాళ్లకి ప్రాముఖ్యం ఇచ్చేవాళ్లు. వచ్చిన ఆరు నెలల్లోనే బాగా వర్క్ తెలిసిన వాడినని తెలిసీ న న్నొక పని లేని, పనికిరాని సీట్లోకి బదలీ చేశారు. అప్పటి వరకు కొంత జాబ్ సాటిస్‌ఫాక్షన్ ఉండేది. ఇప్పుడు అది కూడా లేకుండా పోవడంతో జీవితం నిర్వీర్యమై పోతోందన్న భావం అప్పటికే నా తల్లి తండ్రుల మీద ఏర్పడ్డ ద్వేషానికి ఆజ్యం పోసింది.

జీవితంలో మొట్టమొదటి సారి నేను తాగి ఇంటికెళ్లి నా భార్య మీద ఆకారణంగా చెయ్యి చేసుకున్నాను. అమ్మా, నాన్నగారూ అడ్డం రాబోయారు. నాలో అంతర్గతంగా రగులుతున్న క్రోధం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. వాళ్లని నానా మాటలు అన్నాను. వాళ్ల చేతకాని తనం వల్లే నా బతుకిలా అయ్యిందని చీదరించుకున్నాను నాన్నగారు క్రుంగిపోయారు. అమ్మ ఏడుస్తూ స్పృహ తప్పి పడిపోయింది. అయినా నా హృదయం చలించలేదు. మర్నాడు నాన్నగారు, "నేను చేసింది తప్పే..." అంటూ ఏదో సంజాయిషీ చెప్పబోయారు. "చేసింది చేసి ఇప్పు డేడిస్తే ఏం లాభం" అని ఆయన్ని ఈసడించుకున్నాను. ఆ రోజు నుంచి ఆయన సాధ్యమైనంతవరకు నా ఎదుటికి రాకుండా ఉండడానికి ప్రయత్నించేవారు. ఇంటికి ఆలస్యంగా రావడం, ఎవరితో ఏదీ మాట్లాడకపోవడం నాకు బాగా అలవాటయ్యాయి.

ఒక రోజు రవీంద్రభారతిలో సురేంద్ర, రామం కనిపించారు. వాళ్లిద్దరూ డిగ్రీలో నా క్లాస్‌మేట్స్. ప్రస్తుతం ఇద్దరూ హైదరాబాద్‌లోనే ఉంటున్నారుట. సురేంద్ర డిగ్రీ అయ్యాక కంప్యూటర్స్‌లో పి.జి. డిప్లొమా చేసి ఏదో సాఫ్టవేర్ కంపెనీలో సిస్టమ్ ఎనలిస్ట్‌గా పని చేస్తున్నాడు. రామం బాంక్‌లో క్లర్క్‌గా చేస్తూ సివిల్ సర్వీసెస్‌కి ప్రిపేర్ అవుతున్నాడు. వాళ్లిద్దరిని అలా కలుసుకోవడం నాలో కొంత మార్పు రావడానికి కారణమయ్యింది. కాలేజీ జీవితంలో ఎదురైన సంఘటనలని జ్ఞాపకం చేసుకుని నవ్వుకోవడం, సెలవు దినాల్లో ఏ సినిమాకో సాంస్కృతిక సభలకో వెళ్లడం నాకు కొంచెం రిలీఫ్‌గా అనిపించేది.

ఒక రోజు సరదాగా సురేంద్ర పని చేస్తున్న కంపెనీకి వెళ్లాను. కంప్యూటర్ కంపెనీ కావడం వల్ల ఆఫీసంతా చాలా నీట్‌గా ఉంది. సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషనింగ్, ఆర్టిస్టిక్‌గా తీర్చిదిద్దబడిన చిన్న చిన్న కాబిన్స్, అందమైన రిసెప్షనిస్ట్, హుందాగా కనిపిస్తున్న సురేంద్ర కొలీగ్స్... చాలా బావుం దా వాతావరణం. "ఇలాంటి వాతవారణంలో పని చెయ్యడం హౌ ఛార్మింగ్! యు మస్ట్ బి రియల్లీ హాపీ" అన్నాను. సురేంద్ర పెద్దగా సంతోషపడలేదు. "ఏం సంతోషమో ఏమో? నా తరువాత ఈ కంపెనీలో చేరిన ముగ్గురు కొలీగ్స్ అమెరికా వెళ్లిపోయారు. నేనూ ఆ ఇంటర్వ్యూకి వెళ్లాను. కానీ సెలక్ట్ కాలేదు. ఐ యామ్ ఫీలింగ్ వెరీ డిప్రెసెడ్" అన్నాడు జవాబుగా. సంతోషకరమైన వార్తేతో విన్నవాడిలా నాలో ఏదో సంతృప్తి! బయటకి వచ్చి సిగరెట్టు వెలిగించి హుషారుగా ఇంటికి బయలుదేరాను.

నా సంతోషం ఎక్కువ కాలం నిలువలేదు. ఓ సాయంత్రం సురేంద్ర నన్ను రామాన్ని ఓ ఫైవ్‌స్టార్ హోటల్లో డిన్నర్‌కి తీసుకెళ్లాడు. ఆఖరున చెప్పాడు

(తరువాయి 14వ పేజీలో)

మా విలువైన కస్టమర్లకు దీపావళి శుభాకాంక్షలు

కొద్ది రోజులు మాత్రమే

ఐశ్వర్యయోగం, గొప్ప దీపావళి తక్కువ వ్యవధి డిపాజిట్ స్కీమ్

| మొత్తం రూ॥లు | రోజులు | వడ్డీ సం॥నకు | కానుక |
|---|---|---|---|
| 10.000 | 100 | 22% | వెండి నాణెం |
| 10,000 | 200 | 24% | వెండి నాణెం |
| 10,000 | 300 | 26% | వెండి నాణెం |
| 10,000 | 365 | 27%★ | బంగారు నాణెం |

★ వడ్డీ ముందుగానే నెలవారి, 3 నెలల, 6 నెలల పోస్ట్‌డేటెడ్ చెక్స్ రూపంలో గాని, పోస్ట్‌డేటెడ్ క్యాష్ వారంటి రూపంలోగాని ఇవ్వబడును.

1-11-96 నుండి 30-11-96 వరకు

ఆదివారము తెరిచియుండును. మంగళవారము సెలవు.

AISHWARYA

ఐశ్వర్య ఫైనాన్స్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్

(ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్)

రామకృష్ణ 35 యం.యం. థియేటర్ కాంప్లెక్స్, యన్.టి.ఆర్.ఎస్టేట్, అబిడ్స్, హైదరాబాద్. Ph. 506513.

అసలు విషయం. తనకి వేరే అమెరికన్ కంపెనీలో ఉద్యోగం వచ్చిందిట. జీతం నాలుగువేల డాలర్లుట. నేను తింటున్న ఐస్‌క్రీమ్ నాకు చేదుగా అనిపించింది. బలవంతాన మోహన చిరునవ్వు పులుముకుని సురేంద్రని కంగ్రాట్యులేట్ చేశాను. సురేంద్రని అభినందిస్తున్న రామం కళ్లల్లో కనిపించిన నిజమైన సంతోషాన్ని చూసి గిల్టీగా ఫీలయ్యాను. ఆ రాత్రి నాకు సరిగ్గా నిద్రపట్టలేదు. పులి మీద పుట్రలా మరో రెండు వారాల తరువాత హిందూలో యుపిఎస్‌సి రిసల్ట్స్ వచ్చాయి. రామం ఐ.పి.ఎస్ ఆఫీసర్‌గా ఎన్నికయ్యాడు. నేను రామాన్ని అభినందించడానికి వెళ్లలేదు. పైగా అతను నన్ను కలవడానికి ప్రయత్నిస్తే మోహం చాటు చేసుకున్నాను.

ఆ రోజు నుంచి నాకు జీవితం మరింత దుర్భరమైపోయింది. ఆకలి ఆగర్భశత్రువైయ్యింది. నిద్ర ఎండమావే అయ్యింది. కళ్లు తెరిచినా మూసినా ఒకటే దృశ్యం! ఒక వంక సురేంద్ర అమెరికాలో కారులో ఎనభై మైళ్ల వేగంతో వెళుతున్నాడు. పక్కనే ఓ అందమైన అమ్మాయి. ఇద్దరూ నవ్వుతూ మాట్లాడుకుంటున్నారు. మరో వంక రామం కారు దిగగానే కానిస్టేబుల్స్ పరిగెత్తుకుంటూ వచ్చి సెల్యూట్ చేసి నిలబడ్డారు. ఐదారుగురు ఇన్‌స్పెక్టర్లు వినయంగా చేతులు కట్టుకుని రామం ఆజ్ఞల కోసం ఎదురు చూస్తున్నారు. ఆఖరున నేను మసిబారిన గోడల మధ్య దుమ్ముకొట్టుకుంటున్న ఫైళ్ల మధ్య పనికిరాని పనేదో చేస్తున్నాను. ఎంత ప్రయత్నించినా ఆ దృశ్యం నా కళ్ల ముందు నుంచి చెరిగిపోవటం లేదు. ఆ నిరంతర అంతర్మధనం తాకిడికి నా మనసు శరీరం రెండూ అలసిపోయేవి. కానీ నిద్రకరువైన నాకు నా ఉనికిని భరించడమే గగనమైపోయింది.

ఓ అర్ధరాత్రి అప్రయత్నంగా నా సమస్యకాక పరిష్కారం స్ఫురించింది. ఆత్మహత! అవును నా సమస్య కదే పరిష్కారం. జీవితాంతం నాకు ఇష్టం లేని పని చేస్తూ నేను బ్రతకలేను. అమెరికా వెళ్లే అవకాశం నాకు లేదు. యుపిఎస్‌సి పరీక్షలకి కూర్చుందామంటే ఏజ్ బార్ అయిపోయింది. అందుకే నేను చచ్చిపోవాలి. చచ్చి సాధించేదేమి లేదని నాకు తెలసు. కాని బ్రతుక్కొక ప్రయోజనం లేనప్పుడు దాన్ని త్వరగా ముగించుకుంటే కనీసం చావైనా ఒక ప్రయోజనాన్ని సంతరించుకుంటుంది. కలుపు మొక్కలాంటిది నా జీవితం. అది పుష్పించదు ఫలించదు. ఏరి పారెయ్యడమే దానికి మందు. అందుకే నేను చచ్చిపోవాలి. బ్రతికే అధికారం నాకు లేదు.

బ్రతికుండగా నేను సాధించలేని గౌరవ మర్యాదలు మరణించాక నాకు దక్కడానికి నేనొక ఉపాయం ఆలోచించాను. వారం రోజుల తరువాత నేను ఇంటికి రాగానే అమ్మనాన్న సంభ్రమంగా నాకు ఎదుకొచ్చారు. నాన్నగారి చేతిలో ఒక ఉత్తరం. నేను ఫిజిక్స్‌లో పి.హెచ్.డి. చెయ్యడానికి పెట్టుకున్న అప్లికేషన్‌ని అంగీకరిస్తున్నట్లు, స్కాలర్‌షిప్ కూడా గ్రాంట్ చేస్తున్నట్టు ఒక అమెరికన్ యూనివర్సిటీ నుంచి వచ్చిన ఉత్తరం అది. చాలా రోజుల తరువాత ఇంట్లో అందరితో ఆప్యాయంగా మాట్లాడాను. న్నాగారు చెమ్మగిల్లిన కళ్లతో నన్ను కౌగిలించుకున్నారు. అమ్మ ఆనందానికి అవధులే లేకుండా పోయాయి. పాపం వాళ్లకి తెలియదు. ఆ ఉత్తరం ఏ యూనివర్సిటీ పంపించింది కాదనా నేను సృష్టించిందేనని! "పావం చాలా తెలివిగలవాడు. అద్భుతమైన అవకాశం వచ్చి కూడా దాన్ని ఉపయోగించుకునే ప్రాప్తం లేక వెళ్లిపోయాడు. బ్రతికుంటే ఎంత పైకొచ్చేవాడో!" అంటూ నలుగురూ గొప్పగా నా గురించి చెప్పుకోవడం నాకప్పుడే స్పష్టంగా వినబడుతోంది.

నాలో కొత్తగా కనపడుతున్న ఉత్సాహాన్ని చూసి అందరికన్నా ఎక్కువగా సంతోషించింది నా భార్య. ఆ రాత్రి నేను తనని దగ్గరకి తీసుకున్నప్పుడు గువ్వలా నా గుండెల్లో ఒదిగిపోయి, "మీరు అమెరికా వెళ్లిపోతే మిమ్మల్ని వదిలి నేనొక్కదాన్నే ఉండలేను" అంది అమాయకంగా. "నేను అక్కడికి వెళ్లాక పరిస్థితులను పట్టి వీలైనంత త్వరలో నిన్ను తీసుకు వెళతాను. ఒక వేళ నాకేదైనా అయితే మాత్రం నువ్వు అధైర్యపడకుండా మన బాబుని గొప్ప ప్రయోజకుడిగా తీర్చిదిద్దాలి" అంటూంటే నా కంఠం సన్నగా వొణికింది.

ఢిల్లీలో నా ముఖ్యమైన స్నేహితుడి పెళ్లికి వెళ్లి వచ్చాక వీసాకి అప్లై చేస్తానని ఇంట్లో చెప్పి నేను ఢిల్లీకి బయలుదేరాను. నాకు వీడ్కోలు చెప్పడానికి వద్దంటున్నా ఇంటిల్లి పాదీ స్టేషన్‌కి వచ్చారు. రైలు కదలుతుంటే మెల్లిగా చెయ్యి ఊపుతూ వాళ్లందరికీ ఏ కష్టం రాకుండా చూడమని ఆ భగవంతుణ్ణి ప్రార్థించాను. ఢిల్లీ నుంచి నా అసలు గమ్యస్థానమైన ముస్సోరికి వచ్చాను. అంతకి ముందు నేను మూడు నాలుగుసార్లు ముస్సోరి రావడం జరిగింది. నాకు సుపరితమైన ముస్సోరీ కొండల్లో తనువు చాలించాలన్నది నా ఉద్దేశం. నిన్న సాయంత్రం ఆ కొండ చెరియ అంచు నుంచి మృత్యువు ముంగిట నుంచి నన్ను వెనక్కి లాగి మీద నా ప్రయత్నాన్ని వమ్ము చేశారు."

మాట్లాడడం పూర్తి చేసిన నేను తలెత్తి పైకి చూశాను. నా ప్రస్తుత మానసిక పరిస్థితికి మల్లే ఆకాశం కూడా మేఘావృతమై ఉంది. సోఫియా హెన్రీ ఇద్దరూ చాలా సేపు మౌనంగా ఉండిపోయారు. మేము ముగ్గురం ముస్సోరీ హోటల్ ప్రాంగ ణంలో ఉన్న చిన్న గార్డెన్‌లో కూర్చుని ఉన్నాము. అప్పటికే బాగా పొద్దుపోవడంలో ముస్సోరీ దిగువన ఉన్న డెహ్రాడూన్‌లో దీపాలు ఒక్కక్కటి ఆరిపోవడం మొదలుపెట్టాయి.

మా మధ్య ఏర్పడ్డ మౌనాన్ని ముందుగా సోఫియా ఛేదించింది. "మారుతున్న విలువల మధ్య అపరిమతంగా పెరిగిపోతున్న విలువల మధ్య మనిషికి బ్రతుకు ఎంత కష్టభుయిష్టమైపోతోంది! అవగాహన లోపించిన ఎంతమంది మనుషులు జీవిత పర్యంతం విషవలయాలలో చిక్కుకుపోయి కొట్టుమిట్టాడుతున్నారు! తమ ఎదురుగా ఉన్న అందాలని గుర్తించలేక ఎండమావుల కోసం పరుగులు తీస్తున్నారు. మీకు తెలుసా? ప్రపంచ వ్యాప్తంగా ప్రత రోజూ కొన్ని కోట్ల నిద్రమాత్రలు అమ్ముడవుతూన్నయి. కారణం? ప్రెజర్, ఆరాటం. ఏం కావాలో తెలీదు కానీ ఏదో కావలన్న ఆరాటం. ఒకళ్ళని చూసి ఒకళ్ళు, వాళ్ళని చూసి మరొకళ్ళు, సక్సెస్‌కి మనం ఆపాదిస్తున్న అపరిమితమైన ప్రాముఖ్యం మన జీవితాల్లో సంతోషాన్ని తీవ్రంగా హరించివేస్తుంది. జీవన సంగ్రామంలో విజయం సాధించలేని వాళ్ళు ఆత్మన్యూనతతో కృంగిపోయి డిప్రెస్ అవుతున్నారు లేదా డ్రగ్స్‌ని, వయొలెన్స్‌ని పరవర్షన్స్‌ని ఆశ్రయిస్తున్నారు.

ఆత్మహత్యలు, హత్యలు, రేప్స్, టీనేజ్ ఎబార్షన్స్, ఓల్డేజ్‌హోమ్స్, పిల్లలు ఇంట్లోంచి పారిపోవడాలు, మనిషికి మనిషికి మధ్య కంటికి కనిపించని అడ్డుగోడలు అన్నీ శరవేగంలో పెరిగిపోతున్నాయి.

తల్లితండ్రుల మీద గౌరవం,భార్యపిల్లల మీద ప్రేమ,మనిషి కి మనిషి మీద విశ్వాసం, కల్మషం లేని స్నేహం, అందమైన ప్రకృతి దృశ్యాన్ని చూసి మనసు పరవశించడం, ఆకరికి మనస్ఫూర్తిగా నవ్వగలగడం అన్నా మృగ్యం అయిపోతున్నాయి. ఎక్కడ చూసినా విపరీత ధోరణులు మారిన విలువల్ని పక్కకి నెట్టేస్తున్నాయి. రాను రాను భవిష్యత్తు ఎలా వుంటుందో ఊహించుకోవాలంటే భయంగావుంది.

హెన్రీ ఏకీభవిస్తున్నట్టుగా తలూపాడు

### స్త్రీ సౌందర్యం

అది ప్రదానంగా పురుషుల క్లబ్. అడపాదడపా ఏ పురుషుడితోనో కలసి ఎవరైనా స్త్రీ కూడా రావడం జరుగుతుంటుంది. ఒక వైపున క్లబ్‌లో కూర్చున్న కొందరు పురుషులు స్త్రీ సౌందర్యం గురించి చర్చిస్తున్నారు.

"స్త్రీ అందమంతా ఆమె కేశాల్లో ఉంది" అన్నాడొకడు.

"నేను ఒప్పుకోను. అందమంతా ఆమె కళ్లల్లో ఉందంటాను" అన్నాడు రెండోవాడు.

"కానే కాదు. ఆమె కాళ్లల్లో ఉంటుంది" అన్నాడు మూడోవాడు.

"మీలో ఎవరో అసలు విషయాన్ని బయట పెట్టే లోగా నే నిక్కడి నుండి లేచిపోక తప్పదు' అంటూ హాండ్ బాగ్ తీసుకుని బయటికి నడిచింది ఆ వనిత.

- ఛాయ

"సోఫియా యూ ఆర్ వెరీ రైట్. మీ యిద్దరి మాటలు విన్నాక నాకొక భావం కలుగుతోంది. ఒక సైకాలజీ ప్రొఫెసర్‌గా నువ్వెలా ప్రతిస్పందిస్తావో నాకు తెలియదు," అంటూ నావైపు తిరిగాడు. "నేను సోషియాలజీ ప్రొఫెసర్నే అయినా ఫిలాసఫీ అందునా ఓరియెంటల్ ఫిలాసఫీ అంటే నాకు ఇష్టం. 'డిజైర్ ఈజ్ రూట్ కాజ్ ఫర్ మిజరీ' అని ప్రతిపాదించాడు బుద్ధుడు. అలాగే 'కంపారిజన్ ఈజ్ రూట్ కాజ్ ఫర్ ప్రెజెంట్ డే హ్యూమన్ ఎమోషనల్ ట్రాజడీ' అని అనిపిస్తోంది నాకు. మనిషి నిరంతరం తనని తాను మరొకళ్ళవ వత్తిడులన్నీ. నీ విషయాన్నే తీసుకో నువ్వు ఎవరితో పోల్చుకోనంత వరకూ నీకు జీవితం ఒక అందమైన అనుభవంలానే అనిపించింది. ఎప్పుడైతే నువ్వు మరొకళ్లతో పోల్చుకోవడం మొదలు పెట్టావో అదే జీవితం నీకు కంటక ప్రాయమైయింది. నువ్వు సురేంద్రతో పోల్చుకుని అలాంటి ఉద్యోగం నీకు లేదే అని బాధపడ్డావు. అదే సురేంద్ర అమెరికా వెళ్లిపోయిన తన కొలీగ్స్‌తో పోల్చుకుని డిప్రెస్ అయ్యాడు. అతను ఇప్పుడు అమెరికాలో సంతోషంగా ఉంటాడని గ్యారెంటీ ఏమీ లేదు. తనకన్నా రెట్టింపు డబ్బు సంపాదిస్తున్న వ్యక్తుల్ని చూసి అతను మళ్లీ డిప్రెస్ కావచ్చు.

నువ్వెప్పుడైనా పిల్లల్ని గమనించావా? ఫర్ దెమ్ లైఫ్ ఈజ్ ఏన్ ఇంటెన్స్‌లలీ మూవింగ్ ఎక్స్‌పీరియన్స్. కష్టాన్ని, సుఖాన్ని, దుఃఖాన్ని సంతోషాన్ని వాళ్లు నిజాయితీగా అనుభవించ కలుగుతారు. బాధ వస్తే ఏడుస్తారు. అంతలోనే సంతోషంలో అన్నీ మరిచిపోయి కిలకిలా నవ్వుతారు. అదే జీవితం అంటే! నిజానికి వయసు పెరుగుతున్న కొద్దీ పెరుగుతున్న అవగాహన వల్ల మనం జీవితాన్ని మరింతగా ఆస్వాదించ కలగాలి. కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉండడానికి కారణం మనిషి పెరుగుతున్న కొద్దీ అర్థంలేని విలువలని వంటపట్టించుకుని కృత్రిమంగా తయారు కావడమే. అందువల్లే అనుభూతులు పోయి ఆరాటం అసంతృప్తి మిగిలి పోతున్నాయి."

హెన్రీ మాటలు నాకు అర్థమై అర్థం కానట్టుగా వున్నాయి. "మనిషి ఉన్నదాంతో తృప్తి పడితే ఇంత ప్రగతి సాధ్యపడేదా? మనిషి అసంతృప్తే కదా ప్రగతికి మూలం?" అన్నాను.

హెన్రీ నాలో ఏకీభవించలేదు. "అక్కడే నువ్వు పొరపడుతున్నావు. ప్రకృతి రహస్యాలు తెలుసుకోవాలనీ ఒక పని చెయ్యడానికి మరింత సులభ మార్గం కనుక్కోవాలని ఒక శాస్త్రజ్ఞుడు పడే తపనకి కారణం అసంతృప్తి కాదు. ఒక కొత్త విషయాన్ని కనుక్కోవాలనే జిజ్ఞాస. అందువల్ల ప్రగతి కారణం మనిషి జిజ్ఞాసే కానీ అసంతృప్తి కాదు. పరిశోధన చేస్తున్న శాస్త్రజ్ఞుడికి అతని పరిశోధన ఒక తపస్సులాంటిది. అతను తనని తాను ఐశ్వర్యవంతుడైన ఒక బిజినెస్ మాగ్నెట్ లోనో, పెద్ద హోదాలో ఉన్న రాజకీయ వేత్తతోనో పోల్చుకుని బాధపడడు. అతని పరిశోధనే అతనికి అన్నిటికన్నా ఎక్కువ ఆనందాన్ని కలిగిస్తుంది. సంతోషంగా ఉండే ప్రతి మనిషి అంతే తనని తాను మరొకళ్లతో పోల్చుకుని బాధపడడు.

సంతోషానికి ఆధారం ఆత్మసంతృప్తి. అది రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. కొంతమందికి ఉన్నదాంతో సరిపెట్టుకుని కూపస్థ మండూకాల్లా బ్రతికెయ్యడం అలవాటైపోతుంది. నిర్మాణాత్మకమైన కృషేదీ చెయ్యకుండా ఏదో ఒక థియరీ ముసుగులో బ్రతికెయ్యడం అలవాటై పోతుంది. మరికొంతమందికి జీవితంలో ఎంత సాధించినా తృప్తి ఉండదు. అందువల్లే వాళ్ల జీవితం ఒక భీకరమైన సంగ్రామంలా గడిచి పోతుంది. చాలా కొద్ది మంది మాత్రమే ఈ రెండు స్థితుల మధ్యా సమతూలనంలో ఉండకలుగుతారు. వాళ్లు ఒకపక్క ఉన్నదానితో సంతృప్తి పడుతూ మరోపక్క జీవితంలో చిన్న చిన్న గోల్స్ సెట్ చేసుకుని వాటిని సాధించడానికి ప్రయత్నిస్తారు. ప్రతిఒక్కరు ప్రతి విషయంలో విజయం సాధించలేక పోవచ్చు. అలాంటప్పుడు తాత్కాలికంగా నిస్పృహ కలిగినా మరో కొత్త లక్ష్యాన్ని ఏర్పరుచుకోవడం ద్వారా మనిషి కొత్త ఉత్సాహాన్ని సంతరించుకుని ముందుకి సాగిపోతాడు. అదే వివేకవంతులు చెయ్యవలసినది. అంతేకానీ తనని తాను నిరంతరం మరొకళ్లలో పోల్చుకునే వాడు ఎన్నిటికీ సంతోషంగా ఉండలేడు. ఎందుకంటే పోలికకి అంతం లేదు.

అయినా మనం ఎవరితో పోల్చుకుని అలా లేమని బాధపడతామో ఆ వ్యక్తికి మనకి తెలియని కష్టాలు బాధలు ఎన్నో ఉండచ్చు. కోట్లాది మంది ఆరాధించే ఫిలిమ్ స్టార్స్ ఆత్మహత్యలు చేసుకోవడాలు, అంతులేని సంపదను గడించిన స్పోర్ట్స్‌మెన్ డ్రగ్స్‌కి బానిసలు కావడాలు, పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నవాళ్లు అవినీతి చర్యలకి పాలుపడి అరెస్ట్ కావడాలు లాంటి విషయాల గురించి నువ్వెప్పుడైనా సీరియస్‌గా ఆలోచించావా?

సుఖానికి సంతోషానికి చాలా తేడా ఉంది. ఒక మనిషి సంతోషంగా బ్రతక గలగడంలో సుఖవంతమైన జీవన విధానం యొక్క పాత్ర పరిమితమైనది. అలా అని సక్సెస్‌ఫుల్ వ్యక్తులు. ఐశ్వర్యవంతులు అందరూ బాధల్లో ఉన్నారనుకోవడం ఆత్మవంచనే అవుతుంది. వాళ్ల సక్సెస్‌ని చూసి మనం అలవరుచు కోవలసినది ఆత్మన్యూనత కాదు. వాళ్ల విజయం వెనుక ఉన్న నిరంతర పరిశ్రమ మీద గౌరవం. వాళ్ల విజయాన్నే కాక ఆ విజయం వెనుక నున్న కృషిని మనం గుర్తించకలిగితే అది మనకి స్ఫూర్తినిస్తుంది. ఆ స్ఫూర్తే మన జీవితాన్ని మరింత అంతంగా తీర్చిదిద్దు కోవడానికి. ఉన్న తృప్తిని మరింత పెంపొందించు కోవడానికి మార్గదర్శి అవుతుంది."

"కంపారిజన్ ద రూట్ కాజ్ ఫర్ ప్రెజెంట్ డే ఎమోషనల్ ట్రాజడీ" అనేది మంచి రిసెర్చి అంశం. నా స్టూడెంట్స్‌కి ఎవరికైనా రికమెండ్ చేస్తాను" అంది సోఫియా. ముగ్గురం ఎవరి ఆలోచనలో వాళ్లు మునిగిపోయాం. అలా ఎంతసేపు గడిచి పోయిందో తెలీదు.

ఒక పెద్ద నీటి బొట్టు నా నుదుటి మీద పడడంలో నేను ఉలిక్కిపడ్డాను. మేఘాలు కరగడం మొదలుపెట్టినట్టు ఉన్నాయి. చిన్న చిన్న చినుకులతో ప్రారంభం అయిన వర్షం చూస్తుండగానే పెద్దదై పోయింది. నన్ను రూమ్ దగ్గిర దిగపెట్టడానికి హెన్రీ నాతో పాటే వచ్చాడు. తలుపు బయిటే నిలబడి, 'ఐ హోప్ యూ విల్ బి ఫైన్ బై టుమారో' అన్నాడు. నా తలకి తగిలిన గాయాన్ని గురించి అంటున్నాడో, నా మనసుకి అయిన గాయం గురించి అంటున్నాడో నాకు అర్థం కాలేదు. చాలా రోజుల తరువాత నేను మనస్ఫూర్తిగా నవ్వి "గుడ్ నైట్ అంటూ అతన్ని విష్ చేశాను.

మార్పు నాలో ఎందుకు వచ్చిందో ఎలా వచ్చిందో నాకు తెలీదు. పక్క మీద పడుకున్న కాసేపటికే నేను ప్రశాంతమైన నిద్రలోకి జారిపోయాను.

గడియారం గంటలకి మెలుకువ వచ్చిన నేను బద్ధకంగా వాళ్లు విరుచుకుంటూ మంచం దిగాను. కర్టెన్ పక్కకి జరిపి కిటికీ తలుపులు తీసాను. అప్పుడప్పుడే తెల్లవారుతోంది. రాత్రి కురిసిన వర్షానికి మబ్బులన్నీ తొలగి పోయినట్టున్నాయి. నిర్మలమైన ఆకాశం, దూరంగా పచ్చని కొండలు, తన బంగారు కిరణాలని ప్రసరిస్తూ పైపైకి వస్తున్న సూర్యుడు. మునుపెన్నడూ ఉషోదయం అంత అందంగా కనపడలేదు నా కళ్లకి! ●

## మిత్రుడి అనుమానం

తాను వల వేసినప్పుడు కొద్దిలో తప్పించుకు పోయిన ఓ పెద్ద చేపను గురించి అతిశయంగా చెప్తూ, ఒక జాలరి తోటి జాలరితో... ఆ చేప ఎంత పెద్దదో వివరిస్తూ రెండు చేతులూ ఇరువైపులా బారజాపాడు. "అదీ. ఇంత పొడవుంది అంత పెద్ద చేపను నేనెప్పుడూ చూడలేదనుకో" అన్నాడు.

తోటి వాడిని పైకీ కిందికీ చూస్తూ "ఏనాడూ చూడని దానిని గురించే చెప్తున్నావని తెలుస్తూనే ఉంది" అని ముక్తసరిగా సమాధానం చెప్పి ఊరుకున్నాడు మిత్రుడు.

\- ఛాయ